# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 175  గుంటూరు,  శుక్రవారం 06- 03 - 2026  పేజీలు : 8  వెల. 4/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ పెడుతున్నాం

## శాసనసభలో సీఎం ప్రకటన



**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని ఇవాళ శాసనసభలో ప్రకటిస్తున్నామన్నారు సీఎం. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు సీఎం. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్ (×ఎఫ్ఫ్) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

50 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.





## గల్ఫ్‌లో తీవ్ర ఉద్రిక్తతలు..

### చిక్కుల్లో 23 వేల మంది భారతీయులు

**ఇంటర్నెట్ డెస్క్, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్‌లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు.
వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో

2లో



మరోసారి ఉదారతను చాటుకున్న సోనూసూద్..

## ఆ ప్రయాణికులకు భరోసా

**ఇంటర్నెట్ డెస్క్:** సినీ నటుడు, మానవతావాది సోనూసూద్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. పశ్చిమాసియాలో నెలకున్న ఉద్రిక్త పరిస్థితుల నడుమ దుబాయ్‌లో చిక్కుకున్న ప్రయాణికుల కోసం అండగా ఉంటానని ప్రకటించారు. ఆ ప్రయాణికులకు ఉచిత వసతి కల్పిస్తామని ఎక్స్ వేదికగా తెలియజేశారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ ప్రాంతంలో పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాలు గగనతలాన్ని మూసివేయడం సహా విమాన సర్వీసులను రద్దు చేశాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. విమానాల రద్దు, దారి మళ్లింపులతో గంటల తరబడి నిరీక్షిస్తున్న ప్రయాణికుల కష్టాలను చూసి సోనూసూద్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వారికి అండగా ఉంటానని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.


**మానవత్వానికి సరిహద్దులుండవు: సోనూ**

'యుద్ధ పరిస్థితుల వల్ల దుబాయ్‌లో చాలామంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. అక్కడ ఉండేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నవారికి మేము ఉచితంగా సురక్షిత

2లో

# యుద్ధం కాదు..

## చర్చలే పరిష్కారం: ప్రధాని మోదీ



**ఢిల్లీ, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్, ఉక్రెయిన్ యుద్ధాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ సమస్యకైనా సైనిక యుద్ధం పరిష్కారం కాదని వ్యాఖ్యానించారు. ఇరాన్ పరిస్థితులు, రష్యా -- ఉక్రెయిన్ యుద్ధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా సమస్యలకు పరిష్కారం యుద్ధరంగంలో కాదని.. చర్చలు– దౌత్యంలోనే ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ దేశాలు సంభాషణ, దౌత్య మార్గాన్ని అనుసరించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు శాంతియుత పరిష్కారం అవసరమని వ్యాఖ్యానించారు. భారత్ ఎప్పటినుంచో శాంతి, సంభాషణ, దౌత్యానికి మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల మానవ నష్టం పెరుగుతుందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు.



## హోం మంత్రి అనితకు అస్వస్థత..

**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అస్వస్థతకు గురయ్యారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఆమె కొంత అస్వస్థతకు గురయ్యారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న వైద్యులు.. అనితకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు బీపీ అధికంగా ఉందని గుర్తించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడలోని ఆసుపత్రికి మంత్రి అనిత వెళ్లారు.

**స్పందించిన హోం మంత్రి..**


తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై హోం మంత్రి అనిత స్పందించారు. తన ఆరోగ్యం

2లో

# వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం..

**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కీలక ప్రకటన చేశారు. 30 ఏళ్ల క్రితం 1996 మార్చి 5న తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన రోజును గుర్తుచేస్తూ.. ఇప్పుడు పనులను పూర్తి చేసి నీటిని అందించే అవకాశం తనకే వచ్చిందని సీఎం పేర్కొన్నారు సీఎం ట్వీట్ ఇదే..

2లో



## గల్ఫ్‌లో తీవ్ర ఉద్రిక్తతలు.. చిక్కుల్లో 23 వేల మంది భారతీయులు

ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలించే నౌకలు కూడా ఉన్నాయి.ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో భారత్ జెండాలు ఉన్న 12 నౌకలు, తూర్పు వైపున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో మరో 24 నౌకలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియాకు సమీపంలోని ఎర్రసముద్రంలో భారత జెండాలున్న నౌకలు లేవని సమాచారం. రెండు నౌకలు మాత్రం ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఏడెన్ జలాలను దాటుతున్నాయట. ఈ నౌకల్లో సుమారు 1,074 మంది భారతీయులు ఉన్నారట. యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రాంతాల్లో పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నౌకలను జాగ్రత్తగా గమనిస్తోంది. అక్కడ ఇరుక్కుపోయిన భారతీయ సిబ్బందితో చర్చిస్తోంది. భారతీయ జెండాలు, సిబ్బంది ఉన్న నౌకల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా మంగళవారం కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మరోసారి ఉదారతను చాటుకున్న సోనూసూద్.. ఆ ప్రయాణికులకు భరోసా

వసతి కల్పిస్తాం. ఏ దేశానికి చెందిన వారైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా అందరికీ సాయమందిస్తాం' అని సోనూసూద్ తెలిపారు. బాధిత ప్రయాణికులు తమ తమ దేశాలకు చేరుకునేంత వరకూ ఉచిత వసతి సౌకర్యాలు ఏర్పాటుచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మానవత్వానికి దేశ సరిహద్దులు, నిబంధనలేవీ ఉండవన్న ఆయన.. దుబాయ్‌లో ఆశ్రయం పొందేందుకు సాయం అవసరమైన వారు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తనకు మెసేజ్ పంపాలని సూచించారు.

నెటిజన్ల ప్రశంసలు సోనూసూద్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. చాలామంది నెటిజన్లు ఆయన మానవతా సేవలను ప్రశంసిస్తున్నారు. 'సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలోనూ రియల్ హీరో' అంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. కాగా.. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా వేలాది మంది వలస కార్మికులను వారి స్వగ్రామాలకు చేర్చడంలో సోనూ కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత దేశంలోని పలు ప్రాంతాల్లో వరదలు, ప్రకృతి విపత్తుల సమయంలోనూ ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పుడు దుబాయ్‌లో చిక్కుకున్న ప్రయాణికులకు ఉచిత వసతి కల్పించేందుకు ముందుకు రావడంతో మరోసారి ఆయన సేవాభావం ప్రశంసలందుకుంటోంది.

## గారపాడు అందుకూరు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు మండలం గారపాడు గ్రామం నుండి కోసూరు మండలం అందుకూరుకు వెళ్లే రోడ్డు ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మరమ్మత్తులు చేపట్టవలసినదిగా ఆయన మండలాల ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం..

1996 మార్చి 5.... ఆ రోజు తనకు ఇంకా గుర్తుందన్నారు సీఎం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల్లో తీవ్రమైన తాగు, సాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే.. వారి కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం తొలి అడుగు వేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో.. జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని వినియోగించుకునే ఆలోచనతో 30 ఏళ్ల క్రితం ఇదే రోజున (1996 మార్చి 5న) ముఖ్యమంత్రిగా తాను వెలిగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు.

అనేక కారణాలతో తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలైన వెలిగొండ పనులను మళ్లీ 2014-19 మధ్య వేగవంతం చేశామన్నారు సీఎం. ప్రాజెక్ట్ కోసం రూ.1,414 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం పేరుతో ప్రజలను మోసం చేసి నవ్వులపాలు అయ్యిందని సీఎం అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. రూ.140 కోట్లతో పెండింగ్ బిల్లులు క్లియర్ చేశామని, రూ.585 కోట్లు నిర్మాణంపై ఖర్చు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని అన్నారు .రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జులై నాటికి తొలి ఫేజ్ పనులు పూర్తి చేసి వెలిగొండకు కృష్ణా నీళ్లు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 2027-28 నాటికి ఫేజ్-2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. దశాబ్దాల కలను నిజం చేసి, కరువు ప్రాంతంలో ప్రతీ ఎకరానికి నీళ్లిచ్చి రైతన్న జీవితాలు మారుస్తామని.. హార్టికల్చర్ సాగుతో జీవన ప్రమాణాలు పెంచుతామని చెప్పారు. 'వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## చీరాలలో సైబర్ భద్రతపై అవగాహన



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మిషన్ శక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చీరాల అర్బన్‌లో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈపురుపాలెం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ టి.ఝాన్సీ, అర్బన్ మేప్మా సిబ్బంది, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితకు అస్వస్థత..

బాగానే ఉందని స్పష్టం చేశారు. తన ఆరోగ్యంపై ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. కొద్దిపాటి అలసట కారణంగా చిన్న ఇబ్బంది కలిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత వివరణ ఇచ్చారు.

## జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండల కేంద్రంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక కన్నెగంటి హనుమంతు విగ్రహం సెంటర్లో క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వాలు చాలా ఉత్సాహంగా కొనసాగుతున్నాయని ఈనెల 10 తారీకు వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లి నియోజకవర్గాన్ని అలాగే మండలాన్ని ఉన్నతమైన స్థానంలో నిలిపి పవన్ కళ్యాణ్ కానుకగా ఇవ్వాలని అలానే పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి గడపకి తీసుకెళ్లి జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులి హరి.భీమా అమరయ్య కొప్పుల వెంకటరమణ,సూరే బాల సుబ్బారావు,కటకం భవన్ నారాయణ,కొత్త గోపి,కటకం నరేష్,పగడాల కృష్ణయ్య,కటకం లింగయ్య,కటకం అమరేంద్ర,ఇనగంటి శ్రీను మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన డి.బి.బి.యాస్ అద్యక్షులు పెరుపోగు జార్జి.




**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలో నరిశెట్టి కళ్యాణమండపం నందు గత 32 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖ నందు విశిష్ట సేవలులందించి,ఫాగింగ్, స్ప్రేయింగ్ లో పల్నాడు జిల్లా లో పేరుగాంచి అధికారుల మనవలు పొందిన కోట ఏసుదానం ఉద్యోగ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూన్న దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి.

## చీరాల అభివృద్ధిపై పవన్‌కు ఎమ్మెల్యే వినతి



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య గురువారం ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆయన ఛాంబర్‌లో కలసి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి, తాగునీటి ప్రాజెక్టుల అవసరం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చీరాల, వేటపాలెం మండలాల్లో రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో అనేక రహదారులు నిర్లక్ష్యానికి గురై అధ్వాన స్థితికి చేరాయని తెలిపారు. ఇటీవల తుపాను ప్రభావంతో సముద్రతీర ప్రాంతాల్లోని రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయని వివరించారు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన తాగునీటి ప్రాజెక్టులపై కూడా చర్చించినట్లు చెప్పారు. ఈ అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చీరాల పర్యటనకు రావాలని ఆయనను ఆహ్వానించగా, అందుకు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

## క్రోసూరు మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** బయ్యవరం గ్రామానికి చెందిన బంకా మహేష్ బాబు తాతయ్య బంకా యాకోబు జ్ఞాపకార్థం గా హెల్ప్ ఫౌండేషన్ (సత్తనపల్లి )ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ . ఈ సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ఏ వ్యక్తి అభివృద్ధి లోనైనా చదువు చాలా ముఖ్యమని చిన్న ఉద్యోగం చేసుకుంటూనే సామాజిక బాధ్యతగా తన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలి వారికి ధైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో బంక మహేష్ బాబు చేస్తున్న ఈ చిన్న సహాయాన్ని విద్యార్థులు గుర్తుపెట్టుకుని వారి జీవితాల్లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎదుటివారికి సహాయపడాలి అనే మంచి మనసును కలిగి ఉండాలని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఎం సాంబశివరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మీ భవిష్యత్తు ను తీర్చి దిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ (సత్తనపల్లి) ప్రిన్సిపల్ రమేష్ ఉపాధ్యాయులు జానీ భాష నాగమల్లేశ్వరరావు ఉమామహేశ్వరరావు కవిత సరిత విజయలక్ష్మి కుమారి కోప్పూరి నాని విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు

క్రైమ్ కౌంటర్
గుంటూరు

## క్రోసూరు మండలం లోని 18 పంచాయితీలలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని గ్రామ సభలు





క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు పల్నాడు జిల్లా కోసూరు మండలంలోని 18 పంచాయితీలలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని గ్రామసభలు గురువారం నిర్వహించారు. ఈ సమావేశాల్లో గర్భిణీ మహిళల ఆరోగ్యం పై చర్చ, పిల్లల బరువు మరియు పిల్లల ఎదుగుదల పరిశీలన, రక్తహీనత ఎందుకొస్తుంది? ఎలా తగ్గించాలి, మధుమేహం, రక్తపోటు రోగుల సమస్యలకు సూచనలు ఇవ్వటం జరిగినది సమతుల్య ఆహారం గూర్చి వివరించడం జరిగినది ప్రతి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్లు హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

## లేట్ నైట్ రివ్యూలు తగ్గించండి.. మంత్రికి ఎమ్మెల్యే సూచన



**అమరావతి, మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మంత్రి నారాయణ రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం పర్యటిస్తూ కష్టపడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రోజుకు పలు మున్సిపాలిటీల్లో రివ్యూలు నిర్వహిస్తూ రాత్రి 11 గంటల వరకు మంత్రి పని చేస్తున్నారని, ఆరోగ్య దృష్ట్యా రాత్రి లేట్ రివ్యూలు తగ్గించాలని సూచించారు. మున్సిపల్ శాఖకు రూ.14,538 కోట్ల బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన పీఎమ్ఏవై అర్బన్ హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్ల నిర్మాణంపై ఎమ్మెల్యే ప్రస్తావిస్తూ.. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 7.1 లక్షల ఇళ్లు మంజూరు చేశారని, 2014–2019 మధ్య సుమారు 5 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత వైఎస్ జగన్ ప్రభుత్వం 2.39 లక్షల టిడ్కో ఇళ్లను రద్దు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇళ్ల కోసం డబ్బులు కట్టిన 2.39 లక్షల మంది లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విశాఖ నార్త్ నియోజకవర్గంలో ట్రై జంక్షన్‌లో 1296 ఇళ్లు, చీమలపల్లి లో 288 ఇళ్లు మొత్తం 1596 ఇళ్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లబ్ధిదారులు రూ.3.65 లక్షల బ్యాంకు లోన్ తీసుకుని ఈఎమ్ఐలు చెల్లిస్తున్నా ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ.. వెంటనే టెండర్లు పిలిచి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వీఎమ్ఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్ 2041లో అనకాపల్లి -- రాజకాలవ రోడ్డును 100 మీటర్ల వెడల్పుగా నిర్ణయించడంపై అభ్యంతరం తెలిపారు. ప్రస్తుతం రోడ్డుకు 60 మీటర్లు సరిపోతుందని, అదనంగా 40 మీటర్లు అవసరం లేదని చెప్పారు. రోడ్డు విస్తరణ కోసం 700 ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని, రైతులకు అన్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్ఏఎల్ఏ కన్వర్షన్ చార్జీల మార్పులు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. మున్సిపల్ పనుల్లో రూ.3000 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం రూ.1300 కోట్లు క్లియర్ చేసినందుకు మంత్రికి అభినందనలు తెలిపారు. చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు కూడా త్వరగా చెల్లించాలని కోరారు. పాత జీవో 35 అమలు చేయాలని, జీవో 62 సరైనది కాదని అభిప్రాయపడ్డారు. పూర్తి అయిన భవనాల పనులకు పేమెంట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరారు.

## బిహార్ సీఎం సంచలన ప్రకటన.. నేడే రాజ్యసభకు నామినేషన్!




**ఇంటర్నెట్‌డెస్క్:** జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. దీంతో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటివరకు తాను మూడు సభల్లో సభ్యుడిగా ఉన్నానని, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించి 'నాలుగు సభల క్లబ్'లో చేరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి ఎంతో మద్దతిచ్చారు. అంకితభావంతో నా నేను విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభించినప్పటి నుంచి నా మనసులో ఓ కోరిక ఉంది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలతో పాటు పార్లమెంట్‌లోని ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలి అనుకుంటున్నాను. నూతన బాధ్యతలు చేపట్టాక కూడా బిహార్‌తో నా బంధం ఇలాగే కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు నితీశ్ కుమార్.నితీశ్ తాజా ప్రకటనతో.. బిహార్‌కు నూతన ముఖ్యమంత్రి ఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతకే సీఎం పదవీ బాధ్యతలు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు బీజేపీ ఆశావహులు సీఎం కుర్చీ కోసం పోటీపడుతున్నారు. ఆ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి దిలీప్ జాయస్వాల్, దిఘా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. బిహార్‌లో గతేడాది నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. బీజేపీ, జేడీయూ కూటమి తరఫున నితీశ్ కుమార్ రికార్డ్ స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. అయితే.. దేశ వ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభకు వెళ్లేందుకు ఈ రోజే ఆయన నామినేషన్ వేయనున్నట్లు సమాచారం.

## ఇరాన్‌పై అమెరికా దాడులు.. ఆ వ్యాఖ్యలను ఖండించిన భారత్




**ఇంటర్నెట్ డెస్క్:** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.మధ్యప్రాచ్యంలో ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో పలు ఊహాగానాలు ప్రచారమవుతున్నాయి. ఈ క్రమంలో భారత విదేశాంగ శాఖ అన్ని దేశాలతో సమానంగా దౌత్య సంబంధాలను కొనసాగిస్తోందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతున్నప్పటికీ.. ఇరాన్‌తోనూ భారత్‌కు వాణిజ్య, వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అందువల్ల భారత పోర్టులను యుద్ధ కార్యకలాపాలకు వినియోగించేందుకు అనుమతించడం వంటి చర్యలు భారత విదేశాంగ విధానానికి విరుద్ధమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా అమెరికా దాడులకు భారత్ సహకరిస్తోందన్న ప్రచారం అవాస్తవమని కేంద్రం స్పష్టం చేయడంతో ఈ వివాదానికి తెరపడినట్లైంది.

## ఆ రెండు బిల్లులకు ఏపీ శాసనమండలి ఆమోదం..




**అమరావతి, మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులకు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు–2026ని శాసన మండలి ఆమోదించింది. అగ్నిమాపక వ్యవస్థను ఆధునికీకరణ చేసి మరింత బలోపేతం చేయడం కోసం చట్ట సవరణ చేసింది. అగ్నిమాపక వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తూ చట్ట సవరణకు శాసన మండలి ఆమోదం తెలిపింది.అగ్నిప్రమాదాల విషయంలో నిర్లక్ష్యం వహించిన యజమానులపై కఠిన జరిమానా విధిస్తామని శాసన మండలి హెచ్చరించింది. ఈ బిల్లులో లోపాలను సవరిస్తూ చట్ట సవరణ చేసింది. ఆంధ్రప్రదేశ్ జన విశ్వాస్ సవరణ బిల్లు 2006–కు శాసన మండలి ఆమోదం తెలిపింది. మారుతున్న కాలానికి అనుగుణంగా సవరణలు చేస్తూ చట్టసవరణకు ఆమోదించింది. వాడుకలో ఉన్న కొన్ని చట్టాలు రద్దు చేసి కొత్త చట్టంలో సవరణలు చేస్తూ శాసన మండలి ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.

## విశాఖ నిల్వకేంద్రంలో నిండుగా చమురు




**మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ ఆసియాలో భీకర యుద్ధం జరుగుతున్న వేళ ముడి చమురు ఎలా? అనుకుంటూ ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో క్రూడాయిల్ సరఫరా నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. క్రూడాయిల్ ధర పెరుగుతోంది. యుద్ధాలు, సంక్షోభాలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు విపత్కర పరిస్థితుల ను ఎదుర్కొనేందుకు ప్రతి దేశం వ్యూహాత్మక నిల్వలు ఉంచుకోవాలని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ పాతికేళ్ల క్రితమే సూచించింది. ఇంటర్నేషనల్ ఎనర్జీ ప్రోగ్రామ్ ప్రకారం ప్రతి దేశం 90 రోజులకు సరిపడా నిల్వ చేసుకోవాలి. భారతదేశం వ్యూహాత్మక చమురు నిల్వల కోసం 'ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్' పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్‌ను 2004లోనే ఏర్పాటు చేసింది. కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే ఈ సంస్థ దేశంలో మూడు వ్యూహాత్మక చమురు నిల్వ కేంద్రాలను నిర్మించింది. అందులో మొదటిది విశాఖపట్నం. మిగిలిన రెండూ కర్ణాటకలోని మంగుళూరు, పాదురుల్లో ఉన్నాయి. 2015లోనే నిర్మాణం
హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలు విదేశాల నుంచి క్రూడాయిల్‌ను నౌకల ద్వారా విశాఖపట్నానికి దిగుమతి చేసుకొని, రిఫైనరీల్లో శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లను పలు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాయి. తూర్పు తీరంలో విశాఖపట్నం ప్రధాన కేంద్రం కావడంతో ఇక్కడే వ్యూహాత్మక చమురు నిల్వ కేంద్రం ఏర్పాటుచేశారు. విశాఖలోని సింధియా సమీపాన లోవ గార్డెన్స్ ప్రాంతంలో సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఒక కొండ కింద సముద్ర అంతర్భాగంలో 300 అడుగుల లోతున ప్రత్యేక నిల్వ కేంద్రాన్ని నిర్మించారు. దీని ఎత్తు 30 మీటర్లు. వెడల్పు 20 మీటర్లు. పొడవు 5 కి.మీ.. ఇందులో 1.38 మిలియన్ మెట్రిక్ టన్నుల క్రూడాయిల్‌ను నిల్వ చేసుకోవచ్చు. దీని నిర్మాణానికి 2008లో శ్రీకారం చుట్టి 2015లో పూర్తి చేశారు. ఆ ఏడాది జూలైలో ప్రధాని నరేంద్రమోదీ జాతికి అంకితం చేశారు. దీని తరువాత మంగుళూరులో 1.5 మిలియన్ మెట్రిక్ టన్నులు, పాదూరులో 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో వ్యూహాత్మక చమురు నిల్వ కేంద్రాలు నిర్మించారు.

60ఏళ్ల పాటు నిల్వకు అవకాశం

విశాఖలోని వ్యూహాత్మక చమురు నిల్వ కేంద్రంపైన మరో 100 అడుగుల ఎత్తున కొండ ఉంది. భారీ బాంబులు వేసినా నష్టం జరగని విధంగా నిల్వ కేంద్రాన్ని నిర్మించారు. ఇది భూకంపాలకు సైతం చెక్కు చెదరదు. విశాఖపట్నానికి క్రూడాయిల్‌తో వచ్చే నౌకలు తీరానికి 3కి.మీ. దూరాన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆయిల్ జెట్టీ (సింగిల్ పాయింట్ మూరింగ్) వద్ద అన్‌లోడింగ్ చేస్తాయి. అక్కడి నుంచి పైపులైన్ ద్వారా నేరుగా ఆయా సంస్థలకు క్రూడాయిల్ చేరుతుంది. ఈ నిల్వ కేంద్రాన్ని కూడా ఆ విధంగా క్రూడాయిల్‌తో నింపేశారు. ఒకసారి నింపితే దానిని 60 ఏళ్ల పాటు నిల్వ చేసుకొని ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం ఇంకా తీవ్రరూపం దాల్చి ఆయిల్ ట్యాంకర్ నౌకలు ఎక్కడివక్కడ ఆగిపోతే, ఈ నిల్వ కేంద్రాల నుంచి క్రూడాయిల్‌ను ఉపయోగించే అవకాశం ఉంది.

# టిడ్కో ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటన.. ఉగాది నాటికి



**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలోని నగరాలు, పట్టణాల్లో జనాభా ప్రస్తుతం 36 శాతం ఉండగా, 2047 నాటికి 60 శాతానికి చేరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. దీనికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించామని చెప్పారు. గురువారం ఏపీ శాసనసభలో పురపాలకశాఖ బడ్జెట్ రూ.14,538కోట్ల బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెత్త సేకరణ, నిర్వహణ, నీటి పునర్వినియోగం, ప్రతి ఒక్కరికీ ఇళ్లు, రోడ్లు, ఆసుపత్రులు, శ్మశానాలు వంటి అంశాలపై దృష్టి సారించామని మంత్రి వివరించారు.

ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో 2100 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డుల్లోని చెత్తను పూర్తిగా క్లియర్ చేస్తున్నామని.. జూన్ నాటికి అన్ని డంపింగ్ యార్డులు శుభ్రంగా తయారవుతాయని వెల్లడించారు. గతంలో 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని 2.65 లక్షలకు కుదించి, రంగులు మార్చిందన్నారు. ఇళ్లు కట్టకుండానే బిల్లులు చేసిందని విమర్శించారు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం రూ.4,451 కోట్లు హడ్కో రుణం మంజూరైందని.. ఉగాది నాటికి లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు.

పరిశుభ్రమైన వాతావరణంలో 205 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. వీటి ద్వారా 3.07 కోట్ల మంది అల్పాహారం, 3.64 కోట్ల మంది భోజనం, 1.59 కోట్ల మంది రాత్రి భోజనం తీసుకున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మరో 75 క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నగరాలు, పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతులను సులభతరం చేశామన్నారు. వివిధ శాఖల ఎన్‌ఓసీలను సింగిల్ విండో విధానంలో మంజూరు చేస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని.. తణుకులో రూ. 691 కోట్లు, తిరుపతిలో రూ.147 కోట్లు కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. విజిలెన్స్ విచారణ తర్వాత సమస్య పరిష్కారమవుతుందని మంత్రి తెలిపారు.రాజధాని అమరావతిని వైసీపీ మూడుముక్కలాటతో నాశనం చేసిందని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్ల పాత బిల్లులు క్లియర్ చేశామని, మళ్లీ కొత్త టెండర్లు పిలిచి పనులు అప్పగించామని తెలిపారు. వర్షాలు ముగిసిన తర్వాత పనులు వేగంగా జరుగుతున్నాయని.. రాబోయే మూడేళ్లలో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలు ఈ నెలలో పూర్తవుతాయని అన్నారు. మిగతా అధికారుల భవనాలు రెండు నెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు.

మున్సిపాలిటీలకు పన్నుల రూపంలో వచ్చిన రూ. 3,500 కోట్లను వైసీపీ దారి మళ్లించిందని మంత్రి ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పన్ను డబ్బులను సంబంధిత మున్సిపాలిటీల్లోనే ఖర్చు చేసుకునేందుకు అనుమతించామని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. ఆపై మున్సిపల్ బడ్జెట్ గ్రాంట్లను శాసనసభ ఆమోదించింది.

# అసెంబ్లీలో అందరూ ఉంటేనే మసాలా: స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అసెంబ్లీలో అందరూ ఉంటేనే మసాలా ఉంటుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో స్పీకర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల కోసమే ఎమ్మెల్యేలు ఎన్నికవుతారని... అలాంటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన అసెంబ్లీకి గైర్హాజరు సబబు కాదని అన్నారు. వైసీపీలో జగన్ మోహన్ రెడ్డి మినహా మిగిలిన ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని స్పీకర్ గుర్తు చేశారు. వైసీపీ సభ్యులకు నోటీసులు ఇవ్వాలంటే తగిన సమయం రావాలన్నారు. అనర్హత వేటు అంశం ఆంధ్రప్రదేశ్‌లో సక్సెస్ అయితే దేశవ్యాప్తంగా సక్సెస్ అవుతుందని స్పీకర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వచ్చినా అది హాజరుగా పరిగణించాలనే నిబంధన ఎక్కడ ఉందో 'నెంబర్ వన్ స్టూడెంట్' అని చెప్పుకునేవాళ్లు చూపించాలని సవాల్ విసిరారు. గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వస్తే.. అది హాజరుగా పరిగణించబడదని స్పష్టం చేశారు. అడ్డగోలు వాదనలు చేసే వారిని ఏమనాలని స్పీకర్ ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డికి దక్కాల్సిన అన్ని గౌరవ మర్యాదలు లభిస్తున్నాయని అయ్యన్నపాత్రుడు చెప్పారు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలకు అతీతంగా అందరు ఎమ్మెల్యేలతో సరదాగా ఉండేవారని గుర్తు చేశారు స్పీకర్. విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియో ప్రారంభోత్సవానికి సీఎంగా వచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన తనను స్టేజ్‌పైకి ఆహ్వానించి, ప్రోటోకాల్ పాటించలేదని కలెక్టర్‌ను అక్కడే మందలించారని ఆనాటి అనుభవాన్ని స్పీకర్ మీడియాతో పంచుకున్నారు. అప్పట్లో అధికార-ప్రతిపక్ష సభ్యులు సభలో ప్రజా సమస్యలపై పోరాడినా బయట స్నేహంగా ఉండేవారని గుర్తు చేశారు. రాను రాను ఆ సంస్కృతి పోయి విరోధుల్లా తయారవుతున్నారని స్పీకర్ అన్నారు. శాసనమండలి అంటే పెద్దల సభగా.. పెద్ద ఆలోచనలు ఉన్నవారితో నిండి ఉండేదని.. ఇప్పుడు పెద్ద ఆలోచనలు లేని వారు ఉండటం వల్ల ఎలా ఉంటుందో చూస్తున్నామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

# ఏపీ శాసన మండలి రేపటికి వాయిదా

**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం మండలి ప్రారంభమైన తర్వాత.. తిరుమల శ్రీవారి కల్తీ నెయ్యిపై లఘు చర్చ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి వివరణ ఇస్తుండగా.. ఆయన ప్రసంగానికి వైసీపీ సభ్యులు అడ్డు తగిలారు. బుధవారం శాసన మండలి చైర్మన్ మోజేస్ రాజుపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయిన పోస్టుల పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. అందుకు చైర్మన్ స్పందిస్తూ.. చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. మండలిలోనే ఉన్న మంత్రి అచ్చెన్నాయుడు అందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను చైర్మన్ గురించి బుధవారం చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చానని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. అసలు తాను ఈ వ్యాఖ్యలు చేసింది వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గురించి అని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. కానీ దీనిపై ఇప్పటి వరకు సమాధానం లేదని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తాను చేసిన ఈ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

ఈ వ్యాఖ్యలపై వెంటనే అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. ఆ క్రమంలో చైర్మన్ పోడియం చుట్టిముట్టారు. ఆ నిరసనల మధ్య మంత్రి ఆనం లడ్డూ అంశంపై వివరణ ఇస్తున్నారు. దీంతో మండలిలో వైసీపీ సభ్యులు మరింత రెచ్చిపోయారు. మండలిని కొద్దిసేపు వాయిదా వేశారు. ఆ తర్వాత మళ్లీ మండలి ప్రారంభమైంది. అయినా పరిస్థితి పూర్తిగా అదుపులోకి రాలేదు. అలాంటి వేళ.. మండలిని శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ మోజేస్ రాజు ప్రకటించారు.




# చైర్మన్ పోడియం వద్ద వైసీపీ నిరసన.. తీవ్ర గందరగోళం



**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ శాసనమండలిలో మరోసారి గందరగోళం నెలకొంది. తిరుమల నెయ్యి కల్తీ అంశంపై లఘు చర్చ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ అంశంపై వివరణ ఇస్తుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. మంత్రి వివరణ సమయంలోనే మతాల ప్రస్తావన చేసిన అచ్చెన్నాయుడిని మంత్రి పదవి నుంచి తొలగించాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. వైసీపీ సభ్యులు చైర్మన్ పోడియం పైకి ఎక్కి నిరసన చేయడంతో సభను కొద్ది సేపు వాయిదా వేశారు చైర్మన్. నిన్న చైర్మన్‌పై అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ సభ్యుడు అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. అప్పిరెడ్డి డిమాండ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశాలు ఇచ్చారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను చైర్మన్‌ను ఉద్దేశించి నిన్న చేసిన వ్యాఖ్యలపై వెంటనే వివరణ ఇచ్చానని మంత్రి చెప్పారు. 'పోస్టులు పెట్టేది వాళ్లే, ప్రస్తావించేది వాళ్లే' అని వైసీపీ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

అయితే, నిన్న వైసీపీ అధినేత జగన్ క్రిస్టియన్ అని తాను చేసిన వ్యాఖ్యలపై ఇంతవరకు సమాధానం లేదని, ఆ వ్యాఖ్యలకు తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని మంత్రి స్పష్టం చేశారు. అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ సభ్యులు చైర్మన్ పోడియంను చుట్టుముట్టారు. నిరసన మధ్యనే లడ్డూ అంశంపై స్టేట్‌మెంట్ ఇవ్వడం ప్రారంభించారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. అయినప్పటికీ వైసీపీ నిరసనలు కొనసాగడంతో చైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

# అసెంబ్లీని సందర్శించిన డిప్లొమా విద్యార్థులు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** ఈశ్వర్ కళాశాల డిప్లొమా విద్యార్థులు మరియు సిబ్బంది గురువారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యక్షంగా అసెంబ్లీ సమావేశాలను వీక్షిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును అవగాహన చేసుకునే అవకాశాన్ని పొందారు. విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ హోమ్ మంత్రి వంగళపూడి అనిత మరియు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబును కలుసుకున్నారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి అనిత, శాసనసభ్యులు డాక్టర్ అరవిందబాబు ప్రజా వ్యవస్థ పై విద్యార్థులకు కొంత అవగాహన కలిగించారు.ఈ పర్యటనలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా.మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నజీమా,కళాశాల సిబ్బంది, సభ్యులు అరవింద్ మరియు శివాని విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేలా ఈ పర్యటన ఒక విలువైన అనుభవంగా నిలిచింది కళాశాల డైరెక్టర్ మస్తాన్ షరీఫ్ అన్నారు.

# స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్.

## జిల్లా వ్యాప్తంగా స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని.

**క్రైమ్ కౌంటర్ : నకరికల్లు** –పల్నాడు జిల్లాలో ప్రతి నెలా మొదటి గురువారం నిర్వహిస్తున్న స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ను గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్వర్ణ గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించారు. వైద్యఆరోగ్య, స్త్రీ ఉ శిశు సంక్షేమం, విద్య, పంచాయతీ రాజ్ శాఖల క్షేత్ర స్థాయి సిబ్బంది సచివాలయాల వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ఆరోగ్యకరమైన ఆహారం, జీవన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నకరికల్లు మండలం,కండ్లకుంట గ్రామం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.స్వర్ణ ఆరోగ్య దర్శిని కార్యక్రమానికి కండ్లకుంట గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం ద్వార అనారోగ్యం ఉన్నవారికి చికిత్స అందించడం, ఆరోగ్యకరమైన జీవితానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు. ప్రతి గ్రామంలో ఇదే విధంగా హెల్త్ ఇండికేటర్స్ గురించి,గ్రామాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గ్రామంలోని పెద్దలంతా కూర్చుని సమస్యను పరిష్కరించే విధంగా పెద్దలు, అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నకరికల్లు మండలం అభివృద్ధి గురించి



కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఎఫ్పీఓ ను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికంగా ఉన్న వెటర్నరీ హాస్పిటల్ కు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను మారిన్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,మండల ఎంపీపీ, ఎంపీడీవో, జిల్లా అధికారులు స్థానిక అంగన్ వాడిలు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపట్నం రైతుబజార్‌లో రైస్ ఏటీఎం

విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి గురువారం గోపాలపట్నం రైతుబజార్‌ను సందర్శించి, త్వరలో ఏర్పాటు చేయనున్న 'రైస్ డిస్ట్రిబ్యూషన్ ఏటీఎం' స్థలాన్ని పరిశీలించారు. రైతుబజార్‌లో డిజిటల్ సేవలు, పరిశుభ్రతను పర్యవేక్షించిన ఆయన, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి అపర్ణ ప్రసాద్ విన్నపం మేరకు గేటు విస్తరణ, అదనపు స్వీపర్ నియామకానికి సంబంధించి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్శన రైతుబజార్ అభివృద్ధికి దోహదపడే అంశాలపై దృష్టి సారించింది.



క్రైం కౌంటర్ ప్రకాశం

## హామీలు వెంటనే అమలు చేయాలి! వైసిపి ఇంచార్జిబుర్రా మధుసూదన్ యాదవ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్**,వైయస్ఆర్ సీపీ కార్యాలయంలోని సంస్థాగత కమిటీల నిర్మాణంపై సుదీర్ఘంగా నియోజకవర్గంలో ఏ పంచాయతీలో పెండింగ్ ఉన్నాయో నాయకుల సమావే సమావేశం గురువారం జరిగింది. కూటమి ప్రభుత్వము వచ్చాక ఏ పథకాలు అందిస్తున్నారో మహిళలతో చర్చించారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని మహిళలకు నెలకు శ్రీ శక్తి అనే పథకం ద్వారా రూ1500 ఇస్తామని మహిళలని నిండా ముంచి వేశారని అన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇస్తానని ఇవ్వకుండా అంగన్వాడీ కార్యకర్తల గౌరవ వేతనాలను పెంచుతామని మోసం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే చెల్లుతుందని చెప్పారు.మనం చేయలేనిది చెప్పకూడదు మాట ఇస్తే తప్పకూడదు అనే నినాదంతో గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు అడుగులు వేశారు. గతంలో 42 రోజులు ధర్నాలు చేసిన వాటికి గౌరవ వేతనం కల్పించి సాధ్యమైనంతవరకు చేయాల్సిన న్యాయం అంగన్వాడీ వర్కర్లకు గత ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని అన్ని వర్గాల వారికి ఎంతవరకు న్యాయం చేయగలము అంతవరకువైయస్ జగన్మోహన్ రెడ్డి చేయడం జరిగింది. ఈ కూటమి ప్రభుత్వం లాగా అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయలేదని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చినదే కాకుండా ఇప్పుడు వాళ్లకి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ధర్నా చేస్తే వారిని పోలీసులతో నిర్బంధించి అనేక రకాలుగా ఇబ్బంది పెట్టడం జరుగుతుందని చెప్పడం జరిగింది. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేయూత పథకం ద్వారా సంవత్సరానికి మహిళలకు రూ 18500 నేరుగా వారి అకౌంట్లలోనే పడుతుండేవని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...**మార్కాపురం సర్కిల్ కార్యాలయంలోని మహిళా గర్భిణీ సిబ్బందికి శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు మరియు పట్టణ, రూరల్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు ....

## శ్రీగిరిలో భక్తులకు అందుబాటులో టి టి డి పంచాంగాలు




**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి**,తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన శ్రీ



టిటిడి నూతన సంవత్సరం పంచాంగాలతో శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి దేవస్థానం సిబ్బంది...

పరాభవ నామ నూతన సంవత్సర తెలుగు పంచాంగాలను గురు వారం నుండి భక్తులకు అందుబాటులో ఉంచినట్లు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ టిటిడి పంచాంగాలు కావలసిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో దేవస్థానం పని వేళలలో సంప్రదించాలని కోరారు,

## కేజీబీవీని సందర్శించిన డిఈవో



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజీ రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రత్యేక ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడారు. నిర్వహించారు. అనంతరం మద్యాహ్న భోజనం ను పరిశీలించారు. రిజిస్టర్లు పరిశీలించారు. డీఈవో వెంట ఎంఈఓ కె. సుబ్బారెడ్డి ఉన్నారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌కి ప్రధాని మోదీ ఫోన్

**ఇంటర్నెట్ డెస్క్:** అంతర్జాతీయంగా పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కి ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. యుద్ధ వాతావరణం, తాజా పరిస్థితులపై ఆయనతో మోదీ ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. ప్రస్తుతం పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతలపై పలు కీలక విషయాలు సంభాషించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ప్రధాని స్వయంగా సోషల్ మీడియా వేదిక ' (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. ఈరోజు నా స్నేహితుడు అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో మాట్లాడాను. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితిపై మా ఉమ్మడి ఆందోళనలు వెలిబుచ్చాం. దీనికి చర్చలు, దౌత్యమే మార్గమని మేము చర్చించాం. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరణ అవసరం. ఈ విషయం గురించి మరింత చర్చలు జరుపుతాం. త్వరగా శాంతి నెలకొనేలా ప్రయత్నాలు చేస్తాం. ఫ్రాన్స్‌తో భారత్ సమన్వయం కొనసాగుతుంది'





అని ప్రధాని మోదీ తన 'ఙ' పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగముగా కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ లో స్క్రీన్ ప్రజెంటేషన్ ఇస్తూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ బాలకృష్ణ , పోలీస్ సిబ్బంది కళాశాల యాజమాన్యం పాల్గొని మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థినిలకు తెలియ జేశారు.

## ఎక్కువ మందిని కంటే కాన్పు సమయంలో రూ.25 వేలు.. 18 ఏళ్ల వరకు ఉచిత విద్య



**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనాభా నిర్వహణ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో గురువారం కీలక ప్రకటన చేశారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలను కంటే ప్రోత్సహకాలు అందజేస్తామని ప్రకటించారు. రెండు, అంతకంటే ఎక్కువ మందిని కంటే కాన్పు సమయంలో రూ.25 వేలు నగదు బహుమతి, ఆ బిడ్డకు 18 ఏళ్లు వచ్చే వరకూ ఉచిత విద్యను అందజేస్తామని, ఇది గేమ్ ఛేంజర్ అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇచ్చామని, ఇప్పుడు జనాభా నిర్వహణ గురించి చర్చిస్తున్నామని అన్నారు. ఇందుకు సంబంధించిన ముసాయిదా పాలసీ రూపొందిస్తున్నట్టు తెలిపిన సీఎం.. నెల రోజుల పాటు చర్చ జరిపి, ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 2023 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం సంతానోత్పత్తి రేటు 1.5 శాతానికి పడిపోయిందని, 2.1 శాతంగా ఉంటేనే సుస్థిర ప్రగతి సాధ్యమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జాతీయ సగటు కంటే రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.

సంతానలేమితో బాధపడేవారిని ప్రభుత్వం ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. వీరి కోసం మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టి.. సబ్సిడీ ద్వారా పీపీపీ విధానంలో ఐవీఎఫ్ సేవలు అందించే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలిపారు. అలాగే, సీజేరియన్లను తగ్గించడం, 8.8 శాతంగా ఉన్న టీనేజీ గర్భధారణలను 3 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. "1997లో ఆంధ్రప్రదేశ్‌లో జనాభా విధానం అమల్లోకి తీసుకొచ్చాం. రాష్ట్రంలో 1992 నాటికి సంతానోత్పత్తి రేటు 3 ఉండగా ఇప్పుడు 1.5కు దిగిపోయింది.. ప్రస్తుతం దక్షిణాదిలోనే ఈ రేటు తక్కువగా ఉంది. తమిళనాడులో 1.4, కేరళలో 1.6 శాతం ఉండగా.. బిహార్‌లో 3 శాతంగా ఉంది.. రాష్ట్రంలో 57 శాతం మంది ఒక్క బిడ్డతోనే ఆపేస్తున్నారు.. 32 శాతం మంది ఇద్దర్ని కంటే.. కేవలం 9 శాతం మంది మాత్రమే ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానాన్ని కంటున్నారు. రాష్ట్ర జనాభాలో 60 ఏళ్లుపైబడిన వారు 10 శాతం మంది ఉండగా.. 2047 నాటికి వీరి సంఖ్య 23 శాతానికి చేరుతుంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం అమలు చేస్తాం. జనాభా నిర్వహణ విధానాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుంది. టీఆర్ఎఫ్‌ను 2.1కు తీసుకెళ్లడం మన లక్ష్యం. ఎక్కువ మంది పిల్లల్ని కంటే ప్రోత్సహకాలు అందజేస్తాం.. ఇద్దరు లేదా అంతకు మించి కంటే కాన్పు సమయంలో రూ.25వేలు ఇస్తాం.. మూడో సంతానానికి 18 ఏళ్లు వచ్చే వరకూ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంతానోత్పత్తి తగ్గితే పని చేసే వయస్సు జనాభా గణనీయంగా తగ్గి, ఆర్థికాభివృద్ధి మందగిస్తుందని ఆయన హెచ్చరించారు.

## బిహార్ కొత్త ముఖ్యమంత్రి ఎవరు? సామ్రాట్ వర్సెస్ నిత్యానంద్ రాయ్..



బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ త్వరలోనే రాజ్యసభకు వెళ్లనున్నారనే 6లో

# టీచర్‌పై విద్యార్థి దాడి..




**మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్లకు మధ్య ఇటీవల గొడవలు చోటు చేసుకోవడం చూస్తూనే ఉన్నాం. తాజాగా, ఎన్టీఆర్ జిల్లాలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థికి మధ్య గొడవ జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కృష్ణా జిల్లా (ఖతీఅంప్త్రఋ ఱఅర్తీఅఖ్) బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ పాఠశాలలో విద్యార్థి, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు మధ్య గొడవ జరిగింది. ఓ విద్యార్థి తల్లిని నాన్ టీచింగ్ స్టాఫ్ దుర్భాషలాడడంతో ఘర్షణ మొదలైంది. సదరు టీచర్‌పై పదో తరగతి విద్యార్థి.. పిడిగుద్దులు కురిపించాడు. నా తల్లినే తిడతావా.. అంటూ కోపంతో ఊగిపోయాడు. గొడవ జరగడంతో మిగతా టీచర్లంతా అక్కడికి వచ్చారు. ఆ విద్యార్థిని వారించే ప్రయత్నం చేశారు. తన తల్లిని తిట్టడంతో దాడి చేశానని సదరు విద్యార్థి తెలిపాడు. దీనిపై బాధిత టీచర్ మాట్లాడుతూ.. ఆ విద్యార్థి చెడు వ్యసనాలకి బానిసయ్యాడని, మందలించే ప్రయత్నం చేయగా దాడి చేశాడని ఆరోపించారు. సమస్య ఉంటే ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేయాలి గానీ.. ఇలా భౌతిక దాడులకు దిగడం తగదంటూ.. ఆ విద్యార్థిని మిగతా ఉపాధ్యాయులు వారించారు. అనంతరం ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. చివరకు ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సర్దిచెప్పడంతో ఇద్దరూ తమ ఫిర్యాదులు వెనక్కు తీసుకున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ వీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు.

# రహదారుల పక్కన ఉండే వృక్షాల కోసం ప్రత్యేక పాలసీ: పవన్ కల్యాణ్




**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రహదారుల పక్కన ఉన్న భారీ వృక్షాలను విస్తరణ సమయంలో తొలగిస్తున్నారని.. వందేళ్లకు పైగా వయసున్న చెట్లను తొలగించటం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వాటిని వేరే ప్రాంతానికి తరలించడానికి ప్రత్యేక పాలసీ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. నెలరోజుల్లోనే ఈ విషయంపై సానుకూల నిర్ణయం వస్తుందని తెలిపారు. పంచాయతీరాజ్ బడ్జెట్ రూ.15,485కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ రూ.11,217కోట్లు, అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు రూ.713కోట్ల బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. మొక్కలకు జియో ట్యాగింగ్.. కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ఎన్నికల్లోపు ఈ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైనా దృష్టి పెడతామని తెలిపారు. మొక్కలకు జియో ట్యాగింగ్ విషయం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వివరించారు. పట్టుబడిన ఎర్రచందనం విక్రయంపై మంత్రివర్గ ఉపసంఘం త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఏపీలో మూడు వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలకు సకాలంలో ఇచ్చామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## సీతపల్లి బాపనమ్మ అమ్మవారి జాతర పోస్టర్ ఆవిష్కరణ




**(క్రైమ్ కౌంటర్ న్యూస్):** రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలోని మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి ఉగాది జాతర మహోత్సవాల పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విడుదల చేశారు. ఈ జాతర ఈ నెల 14 నుంచి 18 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయ పండుగలు దేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతర నిర్వహణకు మరియు ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.1 లక్ష విరాళం అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

# పర్చడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు

**ఇరాన్‌లో ప్రభుత్వంపై ప్రజలు తిరగబడేలా అమెరికా వ్యూహం.. కుర్దిష్ గ్రూపులనూ రెచ్చగొట్టే ప్రణాళిక**

**కుర్దిష్ తిరుగుబాటు నేతలతో స్వయంగా మాట్లాడిన ట్రంప్!**

**ఇరాన్ అధికార క్షేత్రాలను బలహీన**



**వాషింగ్టన్, మార్చి5:** వైమానిక దాడులతో ఇరాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నా.. ఆ దేశం తనకు ఉన్న స్వల్ప వనరులతోనే దీటుగా బదులిస్తుండటంతో అమెరికా, ఇజ్రాయెల్ తమ వ్యూహాలను మార్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు వైమానిక దాడుల ద్వారా ఇరాన్ అధికార క్షేత్రాలను బలహీనపరుస్తూ.. మరోవైపు ఆ దేశ పౌరులే స్వయంగా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేలా రెచ్చగొట్టే ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ ప్రభుత్వానికి విరోధులుగా ఉన్న రాజకీయ గ్రూపులతోపాటు ఆ దేశం బయట ఉన్న ఇరాన్ వ్యతిరేక సాయుధ గ్రూపులను ఉసిగొల్పే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇరాన్‌కు శత్రువులైన కుర్దు తిరుగుబాటుదారులతో అమెరికా ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆ దేశ మీడియాలో కథనాలు వస్తున్నాయి. మరోవైపు ఇరాన్‌లో అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ ప్రజలను తిరుగుబాటుకు రెచ్చగొట్టే చర్యలను కూడా తీవ్రతరం చేసిందని సమాచారం. ప్రభుత్వంపై తిరగబడాలని ఇరాన్ ప్రజలకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పిలుపునిచ్చారు. అయితే, యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు తగ్గుముఖం పట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజలను మళ్లీ రెచ్చగొట్టి, ప్రభుత్వాన్ని కూలదోసేలా అమెరికా, ఇజ్రాయెల్‌లు వ్యూహాలకు పదును పెట్టాయి.

**కుర్దు నేతలతో ట్రంప్ చర్చలు**

ప్రపంచంలో సొంత దేశమంటూ లేని అతిపెద్ద జాతుల్లో కుర్దులు ఒకరు. టర్కీ, ఇరాక్, ఇరాన్, సిరియా, ఆర్మేనియాల్లో కుర్దులు దాదాపు మూడు కోట్ల మంది ఉన్నారు. వీరిలో సున్నీ ముస్లింలు అధికం. మతపరంగా వైరుధ్యాలు ఉన్నప్పటికీ.. కుర్దిస్థాన్ స్వతంత్ర దేశం కోసం అందరూ పోరాడుతున్నారు. ఇరాన్, ఇరాక్ సరిహద్దుల్లో సాయుధ కుర్దు గ్రూపుల కార్యకలాపాలు ఎక్కువగా ఉన్నాయి. గత నెల 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు మొదలుపెట్టినప్పటి నుంచి వీరితో అమెరికా అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. గత ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా కుర్దు నేతలతో మాట్లాడినట్లు ఆ దేశ అధికార వర్గాలు తెలిపాయి. కుర్దు తిరుగుబాటుదారులకు ఆయు?ధాల పరంగా సహాయం అందించి, ఇరాన్ ఉత్తర ప్రాంతంలోని కొంత భూభాగాన్ని ఆక్రమించుకొనేలా చేయాలనేది అమెరికా, ఇజ్రాయెల్ వ్యూహంగా చెబుతున్నారు. అదే జరిగితే ఇరాన్ సైన్యం, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)లు బలహీనపడినట్లే. అప్పుడు ఇరాన్‌లోని ఇస్లామిక్ ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ శక్తులు ధైర్యంగా పౌర తిరుగుబాటుకు పూనుకొనే అవకాశం ఉ ంటుంది. కుర్దులు ఆక్రమించుకునే భూభాగాన్ని అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాలు వాడుకొని ఇరాన్ సైన్యంపై మరింత ఒత్తిడి పెంచటానికి వీలవుతుంది అని అమెరికా రక్షణ శాఖ అధికారి ఒకరు పేర్కొన్నారు.

**భూతల దాడులతో పనిలేకుండా**

గత ఏడాది జూన్‌లో ఇరాన్‌తో జరిగిన 11 రోజుల ఘర్షణతోపాటు ప్రస్తుత యుద్ధంలో కూడా ఇరాన్ సైనిక, ప్రభుత్వ బలాలను దెబ్బతీయటమే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. గత ఏడాది జూన్ 13న టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై క్షిపణి దాడులు చేసి ఆ సంస్థ కమాండర్ ఇన్ చీఫ్ హొస్సైన్ సలామీతోపాటు చీఫ్ ఆఫ్ స్టాఫ్ బఘేరీని చంపేసింది. మరుసటి రోజు ఇరాన్ రక్షణ శాఖ, రక్షణ పరిశోధన సంస్థ కార్యాలయాలను ధ్వంసం చేసింది. జూన్ 15న ఐఆర్‌జీసీ నిఘా సంస్థను లక్ష్యంగా చేసుకొని, ఆ సంస్థ అధిపతి మొహమ్మద్ కజేమీని హత్య చేసింది. జూన్ 18న ఇరాన్ అంతర్గత భద్రతా సంస్థ ప్రధాన కార్యాలయాన్ని పేల్చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఖమేనీని చంపివేసిన విషయం తెలిసిందే. ఇలా ఇరాన్ సైనిక, అంతర్గత రక్షణ, ప్రభుత్వ వర్గాలను కకావికలం చేస్తూ పౌర తిరుగుబాటుకు ఇజ్రాయెల్ బాటలు వేస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భూతల దాడులతో పని లేకుండానే ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చే వ్యూహంతో వెళుతున్నట్లు చెబుతున్నారు.

**అమెరికా, ఇజ్రాయెల్‌లకు మద్దతిస్తే.. మరణమే**

అమెరికా, ఇజ్రాయెల్‌లకు అనుకూలంగా మాట్లాడినా.. ఆ దేశాలు సాగిస్తున్న యుద్ధానికి మద్దతు తెలిపినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ న్యాయశాఖ అధిపతి ఘోలమ్ హొస్సైనీ మొహసెనీ ఆ దేశ పౌరులను హెచ్చరించారు. బుధవారం ఆయన ప్రభుత్వ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. శత్రు దేశాలకు మద్దతిచ్చే ఇరాన్ పౌరులను ఎవ రినైనా శత్రువులుగా, దేశద్రోహులుగానే పరిగణిస్తామని స్పష్టంచేశారు. గత నెలలో జరిగిన అల్లర్లలో పాల్గొన్న నిరసనకారులపై నమోదైన కేసుల విచారణకు ప్రస్తుతం ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఇరాన్‌లో దేశద్రోహం కేసు నిరూపణ అయితే మరణశిక్ష విధిస్తారు.

# అంగన్‌వాడీ సమస్యలపై అసెంబ్లీలో చర్చ



**అమరావతి, మార్చి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 14వ రోజు సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఇవాళ(గురువారం) శాసన సభలో అంగన్‌వాడీల అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా పాక్షికంగా పూర్తయిన అంగన్‌వాడీ భవనాల అంశంపై పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఈ విషయంపై తెలుగుదేశం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. అంగన్‌వాడీల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని తాము వెళ్లినప్పుడు ఆయా కేంద్రాల్లో ఐదుగురు మాత్రమే ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఇది భారీ కార్యక్రమమని.. చాలా మందికి ఉపాధి కల్పించిందని తెలిపారు. కడియం మండలంలో స్థానిక సంస్థల నిధులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు ఏర్పాటు చేశారని గోరంట్ల బుచ్చయ్య ప్రస్తావించారు.వారికి గ్రాట్యూటీ ఇస్తాం: మంత్రి సంధ్యారాణి అలాగే ఇదే అంశంపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా 55,746 అంగన్‌వాడీ కేంద్రాల్లో 21,756 సొంత భవనాలు, 10,556 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయని వివరించారు. 23,424 కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని... వాటిని అమలు చేస్తున్నామని, వాటిలో కొన్ని భవనాలు నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. 2922 భవనాల నిర్మాణాలను అమలు చేశామని.. వీటిలో 948 అంగన్‌వాడీ భవనాలు పూర్తి దశలో ఉన్నాయని.. వాటికోసం రూ.4కోట్లు విడుదల అయ్యాయని చెప్పుకొచ్చారు. రూ.193 కోట్లు ఉంటే అన్ని అంగన్‌వాడీ భవనాలు పూర్తిచేయగలుగుతామని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 62 సంవత్సరాలు పూర్తయితే వారికి గ్రాట్యూటీ ఇస్తామని స్పష్టం చేశారు. రాగి, జొన్నలను కూడా ఆహారంగా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు అంగన్‌వాడీలకు స్టేషన్ రికగ్నిజైషన్ ఉండటంతో అందరూ సెంటర్లకు వస్తున్నారని పేర్కొన్నారు.

ఆ బాధ్యత టీచర్లకు, ఆయాలకు అప్పగిస్తున్నాం.. 'ముస్తాబు' కార్యక్రమంతో అంగన్‌వాడీల్లోని పిల్లలు కూడా చక్కగా చదువుకొంటున్నారని మంత్రి సంధ్యారాణి వివరించారు. 547 కేంద్రాలు రిపేర్లలో ఉన్నాయని, 9240 కేంద్రాల్లో టాయిలెట్స్, 11,400 కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించామని అన్నారు. అంగన్‌వాడీల్లోని పిల్లలు బరువు పెరుగుతున్నారో లేదో చూసుకొనే బాధ్యత కూడా టీచర్లకు, ఆయాలకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. అంగన్‌వాడీల్లోని పిల్లల హాజరు.. గతంలో 70శాతం ఉంటే.. ఇప్పుడు 93శాతం ఉందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఏపీ ఉందని చెప్పుకొచ్చారు. 20వేల కేంద్రాలకు ఇండక్షన్ స్టౌలు ఇచ్చామని తెలిపారు. ఇండోర్ గేమ్స్, చార్టులు, పిల్లలకు ఈ ఏడాది అందించామని వెల్లడించారు.

**అంగన్‌వాడీలకు జీతాలు పెంచాం..**

అంగన్‌వాడీలకు గతంలో రూ.4200 జీతం ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.11,500 జీతం పెంచామని మంత్రి సంధ్యారాణి తెలిపారు. తమ ప్రభుత్వం అంగన్‌వాడీలకు మూడు సార్లు జీతం పెంచిందని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీలు పది డిమాండ్లు అడిగితే వాటిలో 9 పూర్తి చేశామని తెలిపారు. రూ.75 కోట్లతో 5జీ ఫోన్లను అంగన్ వాడీలకు ఇచ్చామని వివరించారు. జనాభా ప్రాతిపదికన కొత్త అంగన్‌వాడీలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉ ందన్నారు. అంగన్‌వాడీల అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి సంధ్యారాణి మాటిచ్చారు.

కాగా, శాసనమండలిలో వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత టీటీడీ చైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ వైసీపీ సభ్యులు మాధవరావు, కల్యాణి, భరత్ వాయిదా తీర్మానం ఇచ్చారు.

---

వార్తలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆయన నిష్క్రమణతో రాష్ట్రంలో అత్యున్నతమైన సీఎం పీఠం ఖాళీ కానుండటంతో, తదుపరి వారసుడు ఎవరనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న బీజేపీ, ఈసారి ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవాలని పట్టుదలగా ఉంది. నితీశ్ కుమార్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేందుకు మార్గం సుగమం కావడంతో, బిహార్‌లో కొత్త శకానికి నాంది పలకాలని కమలదళం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేసులో ప్రస్తుతం ఇద్దరు హేమాహేమీల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఉ పముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఒకరు కాగా, కేంద్ర సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ మరొకరు. వీరిద్దరూ గతంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉండటంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. సామాజిక సమీకరణాల దృష్ట్యా సామ్రాట్ చౌదరి బలంగా కనిపిస్తుండగా, కేంద్ర పెద్దల ఆశీస్సులు ఉన్న నిత్యానంద్ రాయ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ ఇద్దరు నేతలలో ఒకరిని ఎంపిక చేయడం హైకమాండ్‌కు కత్తిమీద సాములా మారింది.రాష్ట్రంలో పార్టీ పట్టును మరింత బిగించాలంటే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ గడ్కరీ (లేదా సంబంధిత అధినేత) స్వయంగా రంగంలోకి దిగి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. సామాజిక వర్గాల బలాబలాలు, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దృష్టిలో ఉంచుకుని తుది నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యంగా కులగణన తర్వాత మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కొత్త నాయకుడిని ప్రకటించే అవకాశం ఉంది. ఈ పరిణామాలు కేవలం బిహార్‌కే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. నితీశ్ కుమార్ ఢిల్లీకి రావడం, బిహార్‌లో బీజేపీ పూర్తిస్థాయిలో పగ్గాలు చేపట్టడం అనేది రాబోయే రోజుల్లో పెద్ద మార్పులకు సంకేతం. ఒకవేళ సామ్రాట్ చౌదరికి అవకాశం ఇస్తే అది వెనుకబడిన వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతగా మారుతుంది, అదే నిత్యానంద్ రాయ్‌కు ఇస్తే అనుభవానికి పెద్దపీట వేసినట్లవుతుంది.

క్రైం కౌంటర్ కృష్ణా

# ఆర్టీసీ పాస్ ఉంటేనే అనుమతి,,,ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం




**అమరావతి, మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లే.. దివ్యాంగులకు కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించింది. ఇంద్ర ధనస్సు పేరుతో పథకాన్ని ఈ నెల 18న ప్రారంభించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది సందర్భంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ పథకానికి సంబంధించి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగుల్ని ఉచిత ప్రయాణం కోసం ఎలాంటి పత్రాలను పరిగణలోకి తీసుకుంటారన్నది క్లారిటీ లేదు. ప్రస్తుతం దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ కల్పిస్తుండగా.. ఆర్టీసీ బస్ డిపోల్లో పాస్‌లు జారీ చేసి వాటిని పరిగణలోకి తీసుకుని 50శాతం రాయితీ ఇచ్చారు. దివ్యాంగులకు 50శాతం రాయితీ ఇచ్చేందుకు పాస్‌లను పరిగణలోకి తీసుకున్నట్లే.. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఉచిత ప్రయాణం కోసం కొత్త పాస్‌లు జారీచేస్తారా? అనే చర్చ జరుగుతోంది. ఒకవేళ ఇప్పటికే ఉన్న పాస్‌లను పరిగణనలోకి తీసుకుంటారా? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పథకానికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఆర్టీసీ అధికారులకు పూర్తిస్థాయిలో ఆదేశాలు రాలేదు. అయితే ఇప్పటి వరకు పాస్ తీసుకోని దివ్యాంగులు.. కొత్తగా పాస్ తీసుకోవాలంటే సదరం సర్టిఫికెట్‌ను తీసుకెళ్లి ఆర్టీసీ డిపోలో దరఖాస్తు చేసుకుంటే కొత్త పాస్ ఇస్తారు. ఈ అంశంపై ఒకటి, రెండు రోజుల్లో క్లారిటీ వస్తుందని.. క్లియర్‌గా ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ఉచిత బస్సు పథకానికి సంబంధించి.. దివ్యాంగులకు జారీచేసిన పాస్‌లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఇంద్ర ధనస్సు పేరుతో దివ్యాంగులకుఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులు ఉచిత ప్రయాణానికి అర్హులు. స్త్రీ శక్తి పథకంలాగే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకాన్ని అమలు చేస్తారు. అయితే తాజాగా ప్రభుత్వం మరో కీలక ప్రకటన చేసింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే దివ్యాంగుల సహాయకుడికి కూడా రాయితీ ప్రకటించింది. దివ్యాంగులకు ఎస్కార్ట్‌గా వచ్చేవారికి ఏకంగా టికెట్ ఛార్జీలో 50 శాతం రాయితీ ఉంటుంది. దివ్యాంగుల వెంట వచ్చే ఆ సహాయకుడికి ఐదు రకాల బస్సుల్లో టికెట్‌లో 50శాతం రాయితీ ఇస్తారు.

# ఏపీలో పెరిగిన ఎండల తీవ్రత,,,,ఏకంగా 38.5 డిగ్రీలు నమోదు

**అమరావతి, మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అలర్ట్.. ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తోంది వాతావరణశాఖ. మార్చి మొదటి వారంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా కర్నూలులో గరిష్ఠ ఉష్ణోగ్రత ఏకంగా 38.5 డిగ్రీలు నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా, అమరావతి, పల్నాడు జిల్లా, కడప, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. పశ్చిమ గోదావరి, కాకినాడ జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.8 నుంచి 2.4 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. రాయలసీమ జిల్లాల్లో కూడా గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని.. 2 నుంచి 3 డిగ్రీలు పెరగొచ్చని చెబుతున్నారు. ఇక కోస్తా జిల్లాల్లో వేడి, ఉక్కపోత వాతావరణం ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. ఈసారి మార్చి నుంచి భానుడి భగభగలు తప్పవని.. వేడిగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. మార్చి నెలలో శ్రీకాకుళం, ప్రకాశం, మార్కాపురం, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఇటీవల తెలిపారు. ఈసారి వడగాలుల తీవ్రత కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండలకు సంబంధించిన సమాచారం అందించేందుకు రాష్ట్ర కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ను ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ నంబర్లు 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. అంతేకాదు ప్రజలకు వడగాలుల తీవ్రతపై



ఎప్పటికప్పుడు మెసేజ్‌లు కూడా పంపించనున్నారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. బయటకు వెళ్లే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిదంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని.. ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలంటున్నారు. మొత్తం మీద ఈ ఏడాది ఎండలు, వేడిగాలులు తీవ్రత గట్టిగానే ఉండబోతోంది. మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఏప్రిల్, మేలో పరిస్థితి ఏంటని జనాలు భయపడిపోతున్నారు.

# దేశంలోనే తొలిసారిగా,,,,ఏపీలో 'డ్రైవర్ కమ్ గైడ్'




**అమరావతి, మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకంపై ఫోకస్ పెట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటుగా సౌకర్యాలను మెరుగుపరుస్తోంది. కారివాన్ టూరిజం, హోమ్ స్టే వంటి విధానాలను కూడా తీసుకొచ్చింది. తాజాగా మరో ముందడుగు వేసి దేశంలో తొలిసారిగా డ్రైవర్ కమ్ గైడ్ పేరుతో వినూత్న ఆలోచన చేసింది. ఏపీ పర్యాటకశాఖ, ర్యాపిడో సంస్థల కలిసి ఈ డ్రైవర్ కమ్ గైడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ర్యాపిడోలో ఉన్న ఆటో, క్యాబ్ డ్రైవర్లలో మంచి రేటింగ్ ఉన్నవారిని ఎంపిక చేసి టూరిస్ట్ గైడ్‌లుగా శిక్షణను అందిస్తారు. పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన చరిత్ర, సంస్కృతి, విశిష్టత వంటి అంశాలు.. రాష్ట్రానికి వచ్చిన టూరిస్టులతో ఎలా ఉండాలి, వారి భద్రత వంటి అంశాలపై ట్రైనింగ్ ఉంటుంది. ఏపీ పర్యాటకశాఖ, ర్యాపిడోతో ఒప్పందం చేసుకుంటుంది. ఈ డ్రైవర్ కమ్ గైడ్ పర్యాటకుల్ని ఆయా ప్రాంతాలకు కారు, ఆటోల్లో తీసుకెళతారు.. ఆ ప్రాంతాల ప్రత్యేకతలు వివరిస్తారు. ఈ డ్రైవర్ కమ్ గైడ్ కార్యక్రమాన్ని విజయవాడలో ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ర్యాపిడోలోని కారు, ఆటో డ్రైవర్లలో ఫైవ్ స్టార్ రేటింగ్‌లను బట్టి 280 మందిని ఎంపిక చేసి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారట. విజయవాడ తర్వాత విశాఖపట్నం, తిరుపతిలో కూడా ఈ డ్రైవర్ కమ్ గైడ్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని భావిస్తున్నారట. ఇతర రాష్ట్రాలతో పాటుగా విదేశాల నుంచి కూడా పర్యాటక ప్రాంతాలను చూసేందుకు టూరిస్టులు వస్తారు. వీరి కోసం ప్రత్యేకంగా ప్యాకేజీని రూపొందించి.. ర్యాపిడో, ఏపీ ప్రభుత్వంతో కలిసి ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ర్యాపిడో యాప్‌లో మార్పులు చేయనున్నారు.. కొత్తగా టూరిస్ట్ గైడ్ ఆప్షన్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. పర్యాటకులు ర్యాపిడో యాప్ ఓపెన్ చేయగానే ఆ చుట్టుపక్కల ఉన్న దాదాపు 20 వరకు పర్యాటక ప్రాంతాలు కనిపిస్తాయి. టూరిస్టులు వాటిని ఎంపిక చేసుకుంటే.. ర్యాపిడోలో గుర్తింపు పొందిన గైడ్ కమ్ డ్రైర్లు పర్యాటకుల్ని కార్లు, ఆటోల్లు తీసుకెళతారు. ఆయా ప్రాంతాల ప్రత్యేకత, విశిష్టత, చరిత్ర వంటి అంశాలను వారికి వివరిస్తారు. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన ధరల్ని పర్యాటకశాఖ, రాపిడో కలిసి నిర్ణయించి, త్వరలోనే ప్రకటిస్తారు. ముందుగా విజయవాడలో డ్రైవర్ కమ్ గైడ్ విధానాన్ని ప్రారంభిస్తున్నారు. ఆ సమీపంలో భవానీ ఐలాడ్, కొండపల్లి బొమ్మలు, కూచిపూడి, పవిత్ర సంగమం, మంగినపూడి బీచ్, సూర్యలంక బీచ్, ఉండవల్లి గుహలు, అమరావతి స్థూపం, కొండపల్లి కోట వంటి ఎన్నో సందర్శనీయ ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలకు డ్రైవర్ కమ్ గైడ్ తీసుకెళతారు. పర్యాటకులకు ఆయా ప్రాంతాలు, సందర్శనీయ ప్రదేశాల చరిత్ర, విశిష్టతను, ప్రత్యేకతల్ని ఎలా వివరించాలనే అంశాలపై స్క్రీన్ పైన వేసి అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాదు విదేశాల నుంచి వచ్చే టూరిస్టులతో గూగుల్ ట్రాన్స్‌లేట్, లాంగ్వేజ్ యాప్ వంటివి ఎలా ఉపయోగించాలో కూడా శిక్షణలో భాగంగా అవగాహన కల్పిస్తున్నారు. అయితే విజయవాడకు సంబంధించి ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 280 మందిలో ఆటోలు నడిపేవారు 248 మంది ఉన్నారు.. క్యాబ్ డ్రైవర్లు 32 మంది ఉన్నారు. మరి ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ డ్రైవర్ కమ్ గైడ్ ఆలోచన ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

## సచిన్ కుమారుడి వివాహంలో లోకేశ్, బ్రహ్మణి దంపతులు


**అమరావతి, మార్చి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముంబైలో జరిగిన క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్ల వివాహ వేడుకకు ఏపీ మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు హాజరయ్యారు. సెయింట్ రెజిస్ హోటల్లో జరిగిన ఈ వేడుకలో లోకేశ్ దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు ఈ ఘనమైన వివాహ వేడుకకు తరలివచ్చారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు







**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,సీనియర్ జర్నలిస్ట్ ఉప్పుటూరి మాధవరావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులు రవి కిషోర్ బాబు – స్వాతి లను పలు రాజకీయ పార్టీ నాయకులు గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం,మంత్రి మానుగుంట మహీధర రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, విలేకరులు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ ప్రజలే భవిష్యత్తు నిర్ణయించుకోవాలి : ఈయూ, జీసీసీ



**న్యూఢిల్లీ, మార్చి 05:** ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరులో పౌరుల రక్షణ తప్పనిసరి అని యూరోపియన్ యూనియన్ (ఈయూ), జీసీసీ (గల్ఫ్ కో ఆపరేషన్ కౌన్సిల్) మంత్రులు స్పష్టం చేశారు. గురువారం ఇరాన్ యుద్ధంపై యూరోపియన్ యూనియన్, గల్ఫ్ దేశాల విదేశాంగ మంత్రులు వీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశమయ్యారు. అనంతరం వారు సంయుక్త కీలక ప్రకటన చేశారు.అంతర్జాతీయ చట్టాలను పూర్తిగా గౌరవించాలని వారు పేర్కొన్నారు. ఈ సంక్షోభం పరిష్కారానికి చర్చలు, దౌత్యమే మార్గమని వివరించాయి. యుద్ధం ఆగేందుకు సంయుక్తంగా దౌత్య ప్రయత్నాలు చేయాలని నిర్ణయించాయి. ఇరాన్ అణ్వాయుధాలు పొందకుండా చర్యలు అవసరమని ఈయూ, జీసీసీ అభిప్రాయ పడ్డాయి. ఇరాన్ ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకునే పరిస్థితి రావాలంటూ ఈయూ, జీసీసీ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఇరాన్‌పై అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోంది. ఈ యుద్ధం కారణంగా చోటు చేసుకునే తీవ్ర పరిణామాల వల్ల ఏర్పడే చిక్కులు.. మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అలాంటి వేళ.. వాటిపై చర్చించేందుకు ఈయూ, జీసీసీ విదేశాంగ మంత్రులు, భద్రతా విధానానికి సంబంధించిన అత్యున్నత స్థాయి ప్రతినిధులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. దీనికి యూరోపియన్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఖాజా కల్లాస్ సైతం పాల్గొన్నారు.

# సినిమా



## ఆయన గురించి ఈ విషయాలు తెలుసా..

తెలుగు సినిమా చరిత్రలో శంకరాభరణం ఒక మైలురాయి, ఆ చిత్రంలో శంకరశాస్త్రి పాత్ర పోషించిన జే.వి. సోమయాజులు తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆయన పూర్తి పేరు జొన్నలగడ్డ వెంకట సుబ్రహ్మణ్య సోమయాజులు. 1928 జూన్ 30న శ్రీకాకుళం జిల్లాలోని లుకలాం గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి శివరామమూర్తి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్. ఐదుగురు కుమారులు, ఒక కుమార్తెలో సోమయాజులు రెండవవారు. ఆయన సోదరులు రమణమూర్తి, శ్రీరామమూర్తి కూడా నటులే. సోమయాజులు కాలేజీ రోజుల్లోనే నటనకు శ్రీకారం చుట్టారు. శిథిలజీవి నాటకంలో తొలిసారి వితంతువు పాత్ర పోషించారు. తమ్ముడు రమణమూర్తితో కలిసి కవిరాజు మెమోరియల్ క్లబ్ పేరుతో ఎన్జీవో, దొంగాటకం, కాళరాత్రి వంటి అనేక నాటకాల్లో నటించారు. 1944లో, కేవలం 16 ఏళ్ల వయసులోనే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో క్లార్క్‌గా చేరి, అంచెలంచెలుగా డిప్యూటీ కలెక్టర్‌గా ఎదిగారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు నాటక రిహార్సల్స్‌కు సమయం దొరకనప్పుడు, భోజనం చేస్తున్నప్పుడు రమణమూర్తి పక్కనే కూర్చొని స్క్రిప్ట్ చదివి వినిపించేవారు. వాటిని గుర్తుంచుకొని సోమయాజులు నాటకాల్లో నటించేవారు. అన్నదమ్ములిద్దరూ కలిసి గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకాన్ని 42 ఏళ్ల పాటు కొన్ని వందలసార్లు ప్రదర్శించారు. ఆయన జాతకాన్ని మార్చిన చిత్రం శంకరాభరణం. అయితే, ఇది ఆయన తొలి చిత్రం కాదు. అంతకుముందు రారా కృష్ణయ్య చిత్రంలో నటించినా అది ఫ్లాప్ కావడంతో, శంకరాభరణంలో నటించడానికి మొదట ఒప్పుకోలేదు. తమ్ముడు రమణమూర్తి పట్టుబట్టడంతో ఆడిషన్స్‌కు వెళ్లారు.

కళాతపస్వి కె. విశ్వనాథ్ శంకరశాస్త్రి పాత్రకు ఎటువంటి ఇమేజ్ లేని కొత్త వ్యక్తిని వెతుకుతున్నప్పుడు, డిప్యూటీ కలెక్టర్ అయిన సోమయాజులను పిలిపించారు. ఆయన సూటూ బూటూ, హిప్పీ క్రాఫ్ చూసి సందేహించినా, మేకప్ టెస్ట్ తర్వాత సోమయాజులలోనే శంకరశాస్త్రిని దర్శకుడు విశ్వనాథ్ చూశారు. శంకరాభరణం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ పెద్ద విజయం సాధించింది. అంత కీర్తి ప్రతిష్టలు పొందిన తర్వాత, సోమయాజులు చుట్టూ భజనపరులు చేరారు. దర్శకుడు బాపు తెరకెక్కించిన త్యాగయ్య చిత్ర షూటింగ్ సమయంలో, ఆయన పాదాభివందనాలకు అలవాటు పడ్డారు. ఇది ఆయన శంకరశాస్త్రి పాత్ర ద్వారా ప్రజల్లో ఎంత ఎదిగిపోయారో తెలియజేస్తుంది. త్యాగయ్యతో పాటు వంశవృక్షం చిత్రంలోనూ బాపు దర్శకత్వంలో నటించారు. శంకరాభరణం తర్వాత విశ్వనాథ్ దర్శకత్వంలో సప్తపదిలో నటించినా, శంకరాభరణం స్థాయి విజయం దక్కలేదు. నెలవంక, సితార, స్వాతిముత్యం, దేవాలయం, ఆదిత్య 369 వంటి 150కి పైగా చిత్రాల్లో ఆయన నటించారు. రెండు కన్నడ, రెండు హిందీ, ఒక తమిళ చిత్రంలోనూ కనిపించారు.

వ్యక్తిగత జీవితంలో, డిప్యూటీ కలెక్టర్‌గా ఎదిగిన సోమయాజులు ఏనాడూ లంచం తీసుకోలేదు. శంకరాభరణం విజయం తర్వాత ఆయన ప్రభుత్వ ఉద్యోగం ఇబ్బందుల్లో పడింది. అనుమతి లేకుండా నటించి పారితోషికం తీసుకున్నారని ఫిర్యాదులు రావడంతో, అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి శంకరాభరణం చిత్రాన్ని చూసి, తెలుగునాట తొలిసారిగా కల్చరల్ అఫైర్స్ శాఖను సృష్టించి, సోమయాజులను దానికి డైరెక్టర్‌గా నియమించారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఉద్యోగులు సినిమాల్లో నటించి పారితోషికం తీసుకోవచ్చని ఉత్తర్వులు జారీ చేశారు. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును తగ్గించినప్పుడు, సోమయాజులు ఉద్యోగం కోల్పోయారు. ఆ తర్వాత పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం రంగస్థల శాఖకు ఆయన్ను అధిపతిని చేసింది. టికెట్ కొని నాటకాలు చూసే అలవాటును ప్రోత్సహించడానికి రసరజని నాటక సంస్థను స్థాపించి, దాని అభివృద్ధికి కృషి చేశారు. 2004 ఏప్రిల్ 7న కన్నుమూసిన సోమయాజులు, చివరి క్షణం వరకు నటన పట్ల అంకితభావంతో జీవించారు.





## సమ్మర్‌లో పుష్కలంగా లభించే గ్రేప్స్..

ద్రాక్ష తినడానికి ఇష్టపడేవారు వేసవిలో హ్యాపీగా తినొచ్చు. ద్రాక్షలో పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ద్రాక్ష తినడం వల్ల శరీరానికి కూడా ప్రయోజనాలు లభిస్తాయి. ద్రాక్ష రుచిలో మంచిదే కాకుండా అనేక పోషకాలు కూడా ఉంటాయి. ద్రాక్ష తినడం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకుందాం. ద్రాక్షలో విటమిన్ సి మరియు విటమిన్ ఎ పుష్కలంగా ఉంటాయి. ద్రాక్ష తినడం వల్ల రోగనిరోధక శక్తి ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీరు ద్రాక్షను తినవచ్చు. రక్తపోటును నియంత్రించడంలో ద్రాక్ష కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. గుండె సంబంధిత సమస్యలను నివారించడంలో ద్రాక్ష తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి ద్రాక్షను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.ద్రాక్ష పండ్ల ఆరోగ్య ప్రయోజనాలు: ద్రాక్ష పండ్లలో విటమిన్ జ, విటమిన్ ఖ, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి.

ఏదైనా ఆహారం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు మీరు ఆ పండును సరైన పరిమాణంలో తిన్నప్పుడే లభిస్తాయి. మీరు రోజుకు ఒకటిన్నర నుండి రెండు కప్పుల ద్రాక్ష తినవచ్చు. ఎక్కువ ద్రాక్ష తినడం వల్ల మీ ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం, పిత్త స్వభావం ఉన్నవారు పుల్లని పండ్లు తినకుండా ఉండాలి. మీరు ద్రాక్షను కడిగి నేరుగా తినవచ్చు. లేదా మీరు స్మూతీ తయారు చేసి తాగొచ్చు. పాలకూర, దోసకాయ, అరటిపండును పుదీనాతో కలిపి ద్రాక్ష తినండి. దీనితో పాటు, మీరు పెరుగుతో కూడా ద్రాక్ష తినవచ్చు. ద్రాక్ష రసం తాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఉదయం తినడం ఉత్తమం

ఆరోగ్య నిపుణుల ప్రకారం ద్రాక్ష పండ్లను ఉదయం సమయంలో తినడం మంచిది. ఉదయం అల్పాహారం తర్వాత లేదా మధ్యాహ్నానికి ముందు స్నాక్‌లా తినవచ్చు. ఇలా తింటే ద్రాక్షలో ఉన్న సహజ చక్కెరలు శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

ఖాళీ కడుపుతో తినొచ్చా?

కొంతమంది ఖాళీ కడుపుతో ద్రాక్ష తింటారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇది కడుపులో ఆమ్లత్వాన్ని పెంచే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా జీర్ణ సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో కాకుండా తేలికపాటి ఆహారం తర్వాత తినడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

రాత్రి సమయంలో తినడం మంచిదేనా? ద్రాక్షలో సహజ చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల రాత్రి ఎక్కువగా తినడం మంచిది కాదు. రాత్రి సమయంలో తింటే జీర్ణక్రియ నెమ్మదిగా జరిగే అవకాశం ఉంటుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం కూడా ఉంటుంది. అందుకే సాయంత్రం వరకు మాత్రమే ద్రాక్ష తినడం ఉత్తమం. ఎంత మోతాదులో తినాలి? రోజుకు ఒక చిన్న గిన్నె లేదా ఒక కప్పు ద్రాక్ష తినడం సరిపోతుంది. ఎక్కువగా తింటే కడుపు ఉబ్బరం లేదా జీర్ణ సమస్యలు రావచ్చు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు పరిమిత మోతాదులో మాత్రమే తినాలి. ద్రాక్ష పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేసే పండ్లు. అయితే సరైన సమయం, పరిమిత మోతాదులో తీసుకుంటేనే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చు. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తినడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి వేసవిలో ద్రాక్ష పండ్లను మీ ఆహారంలో చేర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోండి.



## పెరుగు లేదా మజ్జిగ..

పాలను ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాతో పులియబెట్టడం ద్వారా పెరుగును తయారు చేస్తారు. ఇది అందరికి తెలిసిన విషయమే. ఇది దాని ప్రోబయోటిక్ కంటెంట్‌ను పెంచుతుంది. జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. దాని ప్రోబయోటిక్స్ కారణంగా, పెరుగు ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తేలికపాటి మలబద్ధకం లేదా యాంటీబయాటిక్ వాడకం నుండి కోలుకోవడంలో కూడా సహాయపడుతుంది.మజ్జిగ: పెరుగును బాగా కలిపి దానికి జీలకర్ర, అల్లం లేదా పుదీనా వంటి తేలికపాటి సుగంధ ద్రవ్యాలు యాడ్ చేసి తయారు చేస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మజ్జిగలో కొవ్వు తక్కువగా ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. అలాగే ఈజీగా జీర్ణం అవుతుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది ??భారంగా అనిపించదు. అలాగే ఆమ్లతను తగ్గించడంలోనూ ఇది సహాయపడుతుంది. ఇందులో ఉపయోగించే సుగంధ ద్రవ్యాలు గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి, తిన్న తర్వాత ఉబ్బరం లేదా జీర్ణ సమస్యలను ఎదుర్కొనే వారికి ఇది మంచి ఎంపిక. అసిడిటీ ఉబ్బరం కోసం ఏమి తీసుకోవాలి?మీరు తరచుగా అసిడిటీ లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, మజ్జిగ తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల బరువుగా అనిపించదు అలాగే సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు పొరకు ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## అభిషేక్ శర్మ పరిస్థితి ఏంటంటే..?

2026 టీ20 ప్రపంచ కప్ సెమీఫైనల్ గెలవడానికి టీం ఇండియా ఏ ప్లేయింగ్ తో బరిలోకి దిగనుందో ఆసక్తిగా మారింది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్‌తో జరగనుంది. నివేదికల ప్రకారం, భారత జట్టు తన ప్లేయింగ్ లో ఎటువంటి మార్పులు చేయకూడదని నిర్ణయించుకుంది. వెస్టిండీస్‌తో ఆడిన అదే జట్టు ముంబైలోని వాంఖడే స్టేడియంలో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అంటే నిరంతరం పేలవ ప్రదర్శన చేస్తున్న అభిషేక్ శర్మ కూడా సెమీఫైనల్ కోసం ప్లేయింగ్ లో చేరనున్నాడు.

టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్..

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా.

దీని అర్థం కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్ ఇంగ్లాండ్‌తో జరిగే సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో ఆడరు.

ఓపెనింగ్‌లో మార్పు ఉంటుందా?

టీం ఇండియా తమ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎటువంటి మార్పులు చేయలేదు. కానీ, భారత జట్టు తమ ఓపెనింగ్ జోడీని మారుస్తుందా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అభిషేక్ శర్మ ఓపెనింగ్‌లో నిరంతరం విఫలమయ్యాడు. అతను వరుసగా మూడుసార్లు 0 పరుగులకే ఔటయ్యాడు. అతను జింబాబ్వేపై అర్ధ సెంచరీ చేశాడు. కానీ, వెస్టిండీస్‌పై కేవలం 10 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, వాంఖడే స్టేడియంలో అభిషేక్ శర్మ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఈ మైదానంలో ఇంగ్లాండ్‌పై సెంచరీ కూడా చేశాడు.

టీ20 ప్రపంచకప్‌లో భారత్-ఇంగ్లాండ్ మధ్య గట్టి పోటీ..

ప్రపంచ కప్‌లో భారతదేశం మరియు ఇంగ్లాండ్ మధ్య ఎప్పుడూ తీవ్రమైన పోటీ ఉంటుంది. రెండు జట్లు ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడాయి, భారతదేశం మూడు మ్యాచ్‌లు గెలిచింది మరియు ఇంగ్లాండ్ రెండు మ్యాచ్‌లు గెలిచింది. గత ం20 ప్రపంచ కప్‌లో భారతదేశం ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇప్పుడు, ఎవరు గెలుస్తారో చూడాలి.




## టీ20 వరల్డ్ కప్‌లో పాక్ ఆటగాడి నీచ బుద్ధి..

2026 : టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రదర్శనే కాదు, ఆ జట్టు ఆటగాళ్ల ప్రవర్తన కూడా వివాదాస్పదంగా మారింది. టోర్నీలో భాగంగా శ్రీలంకలోని క్యాండీ నగరంలో ఉన్న గోల్డెన్ క్రౌన్ హోటల్‌లో పాక్ ఆటగాళ్లు బస చేశారు. ఆ సమయంలో జట్టులోని ఒక ఆటగాడు మహిళా హౌస్‌కీపింగ్ స్టాఫ్ పట్ల అత్యంత అసభ్యకరంగా ప్రవర్తించాడనే వార్త ఇప్పుడు క్రీడా ప్రపంచంలో సంచలనం రేపుతోంది. ఆరోపణల ప్రకారం.. సదరు ఆటగాడు మహిళా సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించగా, ఆమె గట్టిగా అరుస్తూ సాయం కోసం పిలిచింది. దీంతో ఇతర హోటల్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని ఆమెను రక్షించారు. ఈ విషయాన్ని హోటల్ యాజమాన్యం సీరియస్‌గా తీసుకుని టీమ్ మేనేజర్ నవీద్ చీమాకు ఫిర్యాదు చేసింది. హోటల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టుబట్టగా, మేనేజర్ నవీద్ చీమా వారిని క్షమాపణ కోరి, ఆ ఆటగాడిపై భారీ జరిమానా విధించి విషయాన్ని అక్కడితో సద్దుమణిగించారు.ఈ ఘటన పాకిస్థాన్, శ్రీలంక మధ్య జరిగిన చివరి సూపర్ 8 మ్యాచ్‌కు ముందు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఆటగాడు ఎవరనేది ఇప్పటికీ గోప్యంగా ఉంచారు. ఒకవైపు జట్టు సెమీఫైనల్ కూడా చేరకుండా వెనుదిరగడం, మరోవైపు ఇలాంటి క్రమశిక్షణారాహిత్య సంఘటనలు వెలుగులోకి రావడంతో పాక్ క్రికెట్ బోర్డు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సదరు ఆటగాడు స్వదేశానికి తిరిగొచ్చాక పీసీబీ డిసిప్లినరీ కమిటీ ముందు హాజరు కావాల్సి ఉంటుందని, అతనిపై మరిన్ని కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

గతంలో కూడా పాకిస్థాన్ ఆటగాళ్లపై ఇలాంటి ఆరోపణలు వచ్చిన దాఖలాలు ఉన్నాయి. గతేడాది ఇంగ్లాండ్ పర్యటనలో యువ బ్యాటర్ హైదర్ అలీపై లైంగిక దాడి ఆరోపణలు రాగా, సాక్ష్యాధారాల లేక విడుదలయ్యాడు. అలాగే గతంలో మలేషియా పర్యటనలో టీమ్ మసాజర్ మలాంగ్ అలీ కూడా మహిళా సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించి జరిమానా ఎదుర్కొన్నాడు. ఈ వరుస ఘటనలు పాక్ క్రికెట్ పరువును గంగలో కలుపుతున్నాయి.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.